

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం



మంగళవారం, 25 ఫిబ్రవరి 2025


# ప్రతిపక్ష హోదా కావాలంటే జర్మనీ వెళ్లాలి..!




**నిబంధనల ప్రకారమే వైసీపీకి ప్రతిపక్ష హోదా దక్కలేదు**

**ఫిక్స్ అయిపోండి... ఈ అయిదేళ్లు వైసీపీకి ప్రతిపక్ష హోదా రాదు**

**అన్నీ తెలిసే వైసీపీ నాయకులు సభా సమయం, ప్రజాధనం వృథా చేస్తున్నారు**

**వైసీపీ నాయకుడు సభకు వస్తే సమయం ఎంత ఇస్తారనేది తెలుస్తుంది**

**గవర్నర్ ప్రసంగ సమయంలో వైసీపీ తీరు విచారకరం**

**అసెంబ్లీ మీడియా పాయింట్ లో మాట్లాడిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్**

శతఘ్ని న్యూస్: అమరావతి, 'వైసీపీకి ప్రతిపక్ష హోదా అనేది ఈ అయిదేళ్లలో రాదు. ఫిక్స్ అయిపోండి. అది ముఖ్యమంత్రి చంద్రబాబు నేనో కావాలని చేసింది కాదు. ప్రజలు ఇచ్చిన తీర్పు ప్రకారం, మన రాజ్యాంగంలో పొందుపరిచిన నిబంధనల ప్రకారం ఆ పార్టీకి ప్రతిపక్ష హోదా ఇచ్చే అవకాశం లేదు. దీన్ని ఆ పార్టీ నాయకుడు, ఆ పార్టీ ప్రజా ప్రతినిధులు అర్థం చేసుకోవాల'ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. భారతదేశ ప్రజాస్వామ్య పద్ధతుల ప్రకారం ప్రతిపక్ష హోదా దక్కడానికి కావల్సినన్ని సీట్లను వైసీపీ గెలవలేకపోయింది. ఆ విషయం తెలిసినా కావాలనే వైసీపీ నాయకులు విలువైన శాసనసభా సమయం వృథా చేస్తున్నారు. సీట్ల శాతం ప్రకారమే భారతదేశంలో నిబంధనలుంటాయి.. ఓట్ల శాతం ప్రకారం ప్రతిపక్ష హోదా కావాలంటే వైసీపీ పార్టీ నాయకులు జర్మనీ వెళ్లిపోతే బాగుంటుందని సూచించారు. ఇటీవలే జర్మనీలో ఎన్నికలు నిర్వహించారు.. అక్కడ ఓట్ల శాతాన్ని పరిగణనలోకి తీసుకొంటారని, ఇక్కడ సీట్లు ప్రాతిపదికగా ఉంటుందని వైసీపీవాళ్లు గ్రహించాలన్నారు.

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం అయిన నేపథ్యంలో గవర్నర్ ప్రసంగం అనంతరం పవన్ కళ్యాణ్ అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీతో కలసి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "రాష్ట్ర అసెంబ్లీలో రెండో అతి పెద్ద పార్టీగా జనసేన ఉంది. జనసేన కంటే ఒక సీటు అధికంగా తెచ్చుకొని ఉంటే వైసీపీకి ప్రతిపక్ష హోదా అడగకుండానే వచ్చేది. కానీ వారికి ప్రజలు కేవలం 11 సీట్లను మాత్రమే ఇచ్చారు. ఇది ప్రజలు ఇచ్చిన తీర్పు. దీన్ని వైసీపీ నాయకులు అర్థం చేసుకోవాలి. అంతేకాని రాని ప్రతిపక్ష హోదా కోసం విలువైన సమయాన్ని, ప్రజాధనాన్ని వృథా చేయడం తగదు.

**గవర్నర్ ప్రసంగం సమయంలో వైసీపీ తీరు బాధాకరం:**

అసెంబ్లీకి రాకుండా ప్రతిపక్ష హోదా డిమాండు పేరుతో వైసీపీ నేలబారు వ్యూహాలు అమలు చేస్తోంది. దీన్ని ప్రజలు గమనిస్తున్నారు. గవర్నర్ అబ్దుల్ నజీర్ కి గత కొద్ది రోజులుగా ఆరోగ్యం బాగాలేకపోయినా బడ్జెట్ సమావేశాల మొదటి రోజు ఆయన ప్రసంగించేందుకు వచ్చారు. గవర్నర్ ప్రసంగాన్ని పూర్తిస్థాయిలో వినకుండా వైసీపీ నానా యాగీ చేసింది. ప్రసంగ ప్రతులు చింపేయడం, ప్రసంగం మధ్యలో వెళ్లిపోవడం సరైన పద్ధతి కాదు. వారు అనుసరిస్తున్న వైఖరి నిజంగా బాధాకరం. గవర్నర్ ప్రసంగంలో ఏముందో తెలుసుకోకుండానే వైసీపీ నాయకులు ఇష్టానుసారం అరుపులు, కేకలు వేయడం వారి తీరును బయటపెడుతోంది.

**ముందు అసెంబ్లీకి వస్తే కదా సమయం ఎంత ఇస్తారో తెలుస్తుంది:**

వైసీపీ నాయకుడు, వారి ప్రజాప్రతినిధులు మొదట అసెంబ్లీ సమావేశాలకు హాజరుకావాలి. ప్రజల సమస్యలపై స్పందించాలి. హుందాగా చర్చల్లో పాల్గొనాలి. మొదట వైసీపీ నాయకుడు సభకు వస్తే అసెంబ్లీలో మాట్లాడేందుకు ఎంత సమయం ఇస్తారో తెలుస్తుంది. అసలు సభకే రాకుండా, రాని ప్రతిపక్ష హోదా కోసం డిమాండ్లు చేయడం అనేది పూర్తిగా అనైతికం. మొదటి సమావేశాల్లోనే వైసీపీ నాయకులకు గవర్నర్, ముఖ్యమంత్రి, నేను తగిన గౌరవం ఇచ్చాం. 11 సీట్లే వచ్చాయని వారిని ఎవరూ తక్కువ చేసి చూడలేదు. తగిన మర్యాద ఇస్తున్నాం. అయితే అసెంబ్లీకి రాకుండా మాకు సమయం ఇవ్వరు... మేం మాట్లాడలేం అని మాటలు చెప్పకుండా అసెంబ్లీకి వచ్చి చూస్తే సమయం ఎంత ఇచ్చారు..? మీరు ఏం మాట్లాడారో కూడా ప్రజలకు తెలుస్తుంది.

**ప్రోటోకాల్ ను ఎవరైనా పాటించాల్సిందే..:**

ప్రభుత్వ ప్రోటోకాల్ నిబంధనలను ఎవరైనా పాటించాల్సిందే. ప్రోటోకాల్ మేరకు మంత్రివర్గ ప్రమాణ స్వీకారం సమయంలో మంత్రుల వరుసలోనే కూర్చొన్నాను. అలాగే అసెంబ్లీ సమావేశాల ప్రారంభ సమయంలో కూడా గవర్నర్ ని ఆహ్వానించేందుకు రావాలని తెలిపినా– ప్రోటోకాల్ ప్రకారం స్పీకర్, ముఖ్యమంత్రి, శాసనమండలి ఛైర్మన్ వెళ్తారు అని నేను వెళ్లలేదు. ఎవరైనా ఆ ప్రోటోకాల్ ను పాటించాల్సిందే. దీన్ని వైసీపీ నాయకులు గమనించాలి. మీకు ప్రజలు ఇచ్చిన సీట్ల సంఖ్య ప్రకారం మాత్రమే హోదా దక్కుతుంది. దాని ప్రకారం అసెంబ్లీలో మాట్లాడేందుకు, ప్రజా సమస్యలు చర్చించేందుకు తగిన సమయం ఇస్తారనేది గుర్తుంచుకోవాలి" అని పవన్ కళ్యాణ్ అన్నారు.



# జనసేన ఆవిర్భావ సభ నిర్వహణకు 10 కమిటీలు

శతఘ్ని న్యూస్: మార్చి 14వ తేదీన పిఠాపురంలో నిర్వహించే జనసేన ఆవిర్భావ సభను ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు మొదలయ్యాయి. సభ నిర్వహణ పకడ్బందీగా ఉండాలని పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్పష్టం చేశారు. ఈ క్రమంలో 10 కమిటీలను ఏర్పాటు చేశారు. లాజిస్టిక్స్, ప్రాంగణ నిర్వహణ, పబ్లిసిటీ – అలంకరణ, మెడికల్, మీడియా, సోషల్ మీడియా, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, ఫుడ్, వసతి, పార్టీ వాలంటీర్స్ కమిటీలను నియమించారు. పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు మార్చి 1వ తేదీన కాకినాడలో 10 కమిటీల సభ్యులతో, ఈ సభ కోసం నియమించిన పార్లమెంట్ నియోజకవర్గాల సమన్వయకర్తలతో సమావేశం నిర్వహిస్తారు. సభ నిర్వహణకు శ్రీ పవన్ కళ్యాణ్ గారు సూచించిన అంశాలను కమిటీల సభ్యులకు తెలియచేస్తారు.

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
మంగళవారం, 25 ఫిబ్రవరి 2025




# అక్కచెరువుపాడు టిడ్కో ఇళ్ళను సందర్శించిన టిడ్కో చైర్మన్



శతఘ్ని న్యూస్: నెల్లూరు జిల్లా, నెల్లూరు రూరల్, అక్కచెరువుపాడు టిడ్కో ఇళ్ళను ఏపీ టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్ సోమవారం సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా అక్కడున్న సమస్యలపై టిడ్కో లబ్ధిదారుల్ని అడిగి తెలుసుకున్నారు. అక్కడున్న నీటి సమస్యను రెండు మూడు రోజుల్లో పరిష్కరించాలని అధికారులను ఆదేశించడం జరిగింది. వీధిలైట్లు ఏర్పాటు చెయ్యాలని అధికారులకు సూచించారు. మాకు బస సౌకర్యం రేషన్ షాప్ కావాలని వేములపాటి అజయ కుమార్ ని కోరడంతో టిడ్కో లబ్ధిదారులకు ఈ సమస్యలపై అధికారులతో చర్చించి పరిష్కరిస్తానని చెప్పడం జరిగింది. టిడ్కో కాలనీలో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరక్కుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు నూనె మల్లికార్జున యాదవ్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుందర్ రామిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గురుకుల కిషోర్, నెల్లూరు జిల్లాకార్యాల ఇంచార్జ్ జమీర్, కారంపూడి కృష్ణన్ రెడ్డి, జనసేన సీనియర్ నాయకులు సుధా మధు మాధవ్, కరీం పవన్ యాదవ్, జిల్లా సంయుక్త కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, గుర్రం కిషోర్, యాసిన్, వెంకీ మరియు టిడ్కో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జగన్నాథ స్వామి రథానికి కొరికాన భవాని 6 లక్షల విరాళం



శతఘ్ని న్యూస్: పాతపట్నం నియోజకవర్గం ఎల్.ఎన్.పేట మండలంలో గల జగన్నాథ స్వామి ఆలయ రథ నిర్మాణానికి పాతపట్నం నియోజకవర్గ నాయకురాలు శ్రీమతి కొరికాన భవానిని సంప్రదించగా, ఆమె రథ నిర్మాణానికి అవసరమైన 6 లక్షల రూపాయల విలువైన మెటీరియల్‌ను అందించి తన వంతుగా సహాయం చేశారు. ఈ సందర్భంగా జనసైనికులు మరియు జగన్నాథ స్వామి భక్తులు అందరూ శ్రీమతి కొరికాన భవాని గొప్ప మనసుకు హర్షం వ్యక్తం చేశారు.

## పాకలపాటి రఘువర్మకి మద్దతుగా దాసరి రాజు

శతఘ్ని న్యూస్: శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం ఉపాధ్యాయ నియోజకవర్గం నుండి శాసనమండలికి పోటీ చేస్తున్న తెలుగుదేశం జనసేన పార్టీలు బలపరిచిన ఏపీటీఎఫ్ అభ్యర్థి పాకలపాటి రఘువర్మకి మద్దతుగా మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ సోమవారం కవిటి మండలం లోనికవిటి మరియు రాజపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మోడల్ స్కూల్ కవిటి ప్రభుత్వ కళాశాల ఉపాధ్యాయ సిబ్బందిని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ఇచ్ఛాపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి దాసరి రాజు, బి.మణిచంద్ర ప్రకాష్, బి.రమేష్, పి.కృష్ణారావు, పి.సంతోష్, బాసుదేవా రౌలో, బాసుదేవా ప్రసాద్, రంగా రౌలో, బి.చిన్నబాబు, నాగుల హరి బెహరా, రోకళ్ల భాస్కరరావు, అంగ సురేష్, కర్రి నాగరాజు, దూగానా దివాకర్, రంగాల హేమంతు, దూగానా శశి, ధనుంజయ మాస్టర్, మనోజ్, తదితరులు పాల్గొన్నారు.



## జనసేన ఆవిర్భావ వేడుకలకు పార్లమెంట్ నియోజకవర్గాల సమన్వయకర్తల నియామకం

శతఘ్ని న్యూస్: మార్చి 14వ తేదీన పిఠాపురంలో నిర్వహించబోయే జనసేన ఆవిర్భావ వేడుకల నిర్వహణలో భాగంగా పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా సమన్వయకర్తలను నియమించడమైనది. పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల ఇంచార్జులు, పి.ఓ.సి.లు, మండలాధ్యక్షులతో సమావేశాలు నిర్వహించి పార్టీ ఆవిర్భావ వేడుకలను విజయవంతం చేసే బాధ్యతను అప్పగించారు. పార్లమెంట్ నియోజక వర్గాల సమన్వయకర్తల వివరాలు ఇవి...

శ్రీకాకుళం: శ్రీ కొరికన రవి కుమార్
విజయనగరం: శ్రీమతి లోకం నాగ మాధవి
విశాఖపట్నం: శ్రీ సిహెచ్.వంశీకృష్ణ శ్రీనివాస యాదవ్
అనకాపల్లి: శ్రీ పంచకర్ల రమేశ్ బాబు
అరకు: శ్రీ వంపూరు గంగులయ్య
కాకినాడ: శ్రీ తుమ్మల రామస్వామి
రాజమండ్రి: శ్రీ యర్నాగుల శ్రీనివాసరావు
అమలాపురం: శ్రీ బండారు శ్రీనివాసరావు
నరసాపురం: శ్రీ కొటికలపూడి గోవిందరావు
ఏలూరు: శ్రీ రెడ్డి అప్పల్నాయుడు
మచిలీపట్నం: శ్రీ బండి రామకృష్ణ
విజయవాడ: శ్రీ సామినేని ఉదయభాను
గుంటూరు: శ్రీ గాదె వెంకటేశ్వర రావు
బాపట్ల: శ్రీ వడ్రాణమ్ మార్కండేయబాబు
నరసరావుపేట: శ్రీ కిలారు రోశయ్య
ఒంగోలు: శ్రీ షేక్ రియాజ్
నెల్లూరు: శ్రీ వేములపాటి అజయ కుమార్
కడప: శ్రీ తాతంశెట్టి నాగేంద్ర
రాజంపేట: శ్రీ అతికారి కృష్ణ
కర్నూలు: శ్రీ చింతా సురేష్
నంద్యాల: శ్రీ నయుబ్ కమల్
అనంతపురం: శ్రీ టి.సి.వరుణ్
హిందూపురం: శ్రీ చిలకం మధుసూదన్ రెడ్డి
చిత్తూరు: డా.పసుపులేటి హరిప్రసాద్
తిరుపతి: శ్రీ ఆరణి శ్రీనివాసులు

## జనవాణిలో వినతుల స్వీకరణ

శతఘ్ని న్యూస్: మంగళగిరి, జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం మంగళగిరిలో సోమవారం నిర్వహించిన జనవాణి కార్యక్రమంలో రాష్ట్ర నలుమూలల నుంచి ప్రజలు వివిధ సమస్యలపై అర్జీలు సమర్పించారు. జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి మండలి రాజేష్, వీర మహిళ ప్రాంతీయ కో-ఆర్డినేటర్ శ్రీమతి కోలా విజయ లక్ష్మి, లీగల్ సెల్ ప్రతినిధి శీలం నాగ వెంకటరత్నం పాల్గొన్నారు.



## గురజాలలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

శతఘ్ని న్యూస్: గురజాల నియోజకవర్గ కూటమి శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ఆదేశాలతో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు మరియు గురజాల నియోజవర్గ సమన్వయకర్త కటకం అంకారావు సూచన మేరకు సోమవార ఉభయ కృష్ణ, గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించవలసినదిగా పట్టణంలోని ఆక్స్‌ఫర్డ్ స్కూల్ నందు మరియు ప్రముఖ డాక్టర్లను కూటమి నాయకులతో కలిసి పిడుగురాళ్ల మండల జనసేన పార్టీ అధ్యక్షులు కామిశెట్టి రమేష్ ఎన్నికల ప్రచారంలో పాల్గొని అభ్యర్థించడం జరిగింది.



SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం




మంగళవారం, 25 ఫిబ్రవరి 2025




## ప్రతిపక్ష హోదా ప్రజలు ఇస్తే వస్తుంది... అదే ప్రజా తీర్పు



**జనసేన పార్టీ నాయకురాలు తిరుపతి అనూష**

శతఘ్ని న్యూస్: విజయవాడ, ప్రతిపక్ష హోదా అనేది ప్రజలు ఇస్తేనే వస్తుంది.. ఎవరో కావాలని పట్టుబడితే.. ధర్నాలు, వాకౌట్లు చేస్తే వచ్చేది కాదని జనసేన పార్టీ నాయకులు తిరుపతి అనూష అన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఆమె మాట్లాడుతూ గడిచిన ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో రాజారెడ్డి రాజ్యాంగం నడిచిందని, అప్పటి వైసీపీ ప్రభుత్వం అవినీతి, అరాచక, దుర్మార్గ పాలనను ప్రజలు గమనించి ఓటు అనే అయుధంతో వైసీపీకి చావు దెబ్బ కోట్టి కేవలం 11 సీట్లకే పరిమితం చేశారని గుర్తు చేశారు. 2019లో 151 సీట్లతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన వైసీపీ 11 సీట్లకే పరిమితం చేసిన జగన్ రెడ్డి ఆలోచన తీరు, ప్రవర్తన కొంచెం కూడా మారలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఏపీ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం సందర్భంగా గవన్నర్ ప్రసంగం చేస్తున్న వైసీపీ ప్రవర్తించిన తీరు సబబుగా లేదన్నారు. 2024 ఎన్నికల్లో గెలిచిన పార్టీల్లో అసెంబ్లీలో రెండో పెద్ద పార్టీ జనసేన అని, పోటీ చేసిన 21 స్థానాల్లో గెలిచిందని గుర్తు చేశారు. మరి 21 సీట్లు గెలిచిన జనసేనను కాదని.. వైసీపీకి ప్రతిపక్ష హోదా ఎలా వస్తుందో అత్మ విమర్శ చేసుకోవాలని హితవు పలికారు. అనర్హత వేటు నుంచి తప్పించుకునేందుకే జగన్ రెడ్డి అసెంబ్లీకి వచ్చారని, వచ్చిన 2 నిమిషాలకే తిరుగుముఖం పట్టి "మ్యాగీ జగన్ రెడ్డి"గా పేరు సంపదించుకున్నారని ఎద్దేవా చేశారు. ప్రజా సమస్యలపై జగన్ రెడ్డి అండ్ టీం అసెంబ్లీలో మాట్లాడేందుకు భయపడుతున్నారు. కానీ, వాస్తవానికి జగన్ రెడ్డి హయాంలో జరిగిన లోటుపాట్లు గురించి ప్రశ్నిస్తే సమాధానం చెప్పాల్సి వస్తుందనే భయంతోనే మొహం చాటేస్తున్నారన్నారు. అలాగే మళ్లీ తన ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని పగటి కలలు కంటున్నారని, అది జనసేన పార్టీ మనుగడలో ఉన్నంత వరకు జరిగే పని కాదని హితవు పలికారు. అధికారంలోకి రావడం గురించి ఆలోచన మానేసి కనీసం పులివెందులలో అయిన ఓడిపోకుండా చూసుకోవాలని సలహా ఇచ్చారు.

## ఘనంగా అమిలినేని యశ్వంత్ జన్మదిన వేడుకలు



శతఘ్ని న్యూస్: కళ్యాణదుర్గం నియోజకవర్గ ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు తనయుడు అమిలినేని యశ్వంత్ జన్మదినం సందర్భంగా కళ్యాణదుర్గం ప్రజావేదికలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో జనసేన పార్టీ తరపున కళ్యాణదుర్గం జనసేన నాయకులు, వీరమహిళలు యశ్వంత్ ని ప్రత్యేకంగా కలిసి కళ్యాణదుర్గం జనసేన పార్టీ తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, ఆశీస్సులు తెలిపారు. ఈ సందర్భంగా కరువు ప్రాంతమైన కళ్యాణదుర్గం నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని జనసేన పార్టీ తరపున యశ్వంత్ ని జనసేన నాయకులు, వీరమహిళలు ఆకాంక్షించారు. అనంతరం కళ్యాణదుర్గం జనసేన నాయకులు కుంభమేళా నుండి స్వయంగా తీసుకొచ్చిన గంగాజలమును యశ్వంత్ కి అందజేశారు. ఈ జన్మదిన కార్యక్రమంలో జనసేన పార్టీ నుండి కళ్యాణదుర్గం జనసేన ఇంచార్జ్ తో పాటు జనసేన నాయకులు, వీరమహిళలు, జనసైనికులు పాల్గొన్నారు.

## గురువులు మంచి నాయకులను అందించాలి: గాదె, బొనబోయిన

శతఘ్ని న్యూస్: గుంటూరు, ఫిబ్రవరి 27వ తేదీన ఉమ్మడి కృష్ణా గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్న విషయం మనందరికీ తెలిసిందే. ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎన్.డి.ఏ కూటమి అభ్యర్థిగా మాజీ మంత్రివర్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ పోటీ చేయుచున్నారు. వారికి మద్దతుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ స్కూల్ ఉపాధ్యాయులు మరియు యాజమాన్యాలతో గుంటూరు ఆర్ అగ్రహారం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మండపంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి మేకల రవీంద్రబాబు గారు సభా అధ్యక్షత వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆలపాటి రాజేంద్రప్రసాద్ సతీమణి ఆలపాటి మాధవి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస యాదవ్ మాట్లాడుతూ ఆలపాటి రాజేంద్రప్రసాద్ రాజకీయ అనుభవం ఉన్న వ్యక్తి అని, సమస్యల మీద పూర్తి అవగాహన ఉన్న వ్యక్తి అని అన్నారు. అలాగే గత ప్రభుత్వం ఉపాధ్యాయులకు ఏపాటి గౌరవం ఇచ్చిందో మీ అందరికీ తెలుసని, వైన్ షాపుల దగ్గర టీచర్లను నిలబెట్టి వారి మన గౌరవానికి భంగం వాటిల్లేలాగా ప్రవర్తించిన విషయం మనందరికీ తెలుసు అని అన్నారు. కానీ ఎన్.డి.ఏ ప్రభుత్వం పూర్తిగా మీకు అందుబాటులో ఉంటుందని, ఆలపాటి రాజేంద్రప్రసాద్ గారు ప్రవేట్ టీచర్ల సమస్యల పరిష్కారంలో తమ గళాన్ని వినిపించి వాటిని పరిష్కరించగలరని అన్నారు.కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో మెగా డిఎస్సీ వస్తుంది అని, ఇప్పటికే అందుకు సంబంధించి కావాల్సిన ప్రొచెస్స్ పూర్తి అయింది అని అన్నారు. అలాగే బ్యాలెట్ పేపర్లో సీరియల్ నంబర్ 1 కి ఎదురుగా "1" మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించవలసినదిగా కోరారు. ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ సమాజంలో మంచి ఏదో చెడు ఏదో పౌరులకు నేర్పించే వ్యక్తులు గురువులని, సమాజానికి మంచి పౌరులను అందించేది గురువులని అలాంటి గురువులకు మంచి నాయకుడు సమాజానికి అవసరమని మనం చెప్పనవసరం లేదని, వారికి తెలుసని, ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ లాంటి మంచి నాయకుడికి టీచర్లు అందరూ నిలబడి పెద్దల సభకు పంపిస్తారని అన్నారు. అలాగే ప్రైవేట్ స్కూళ్లు మరియు యాజమాన్యాలకు సంబంధించిన సమస్యలు తమ దృష్టికి వచ్చాయని వాటిని కూటమి ప్రభుత్వం పరిష్కరించే దిశగా ఇప్పటికే అడుగులు వేసిందని అన్నారు. గత ఎన్నికలలో ఏ విధంగా అందరూ కూటమి ప్రభుత్వానికి అండగా నిలబడ్డారో అదే విధంగా ఎన్నికలలో కూడా అదేవిధంగా అండగా నిలబడి రాజేంద్ర ప్రసాద్ గారికి గెలిపించాలని కోరారు. కావున మీరు అందరూ కలిసి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి అండగా నిలబడి బ్యాలెట్ పేపర్లో సీరియల్ నంబర్ కి ఎదురుగా "1" మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించవలసిందిగా కోరారు. అలాగే ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు మరియు మాజీ శాసన సభ్యులు కిలారి రోశయ్య మాట్లాడుతూ ఆలపాటి సమస్యలు తీర్చడంలో ఘనాపాటి అని, టీచర్లు మరియు పట్టభద్రుల అందరూ కలిసి ఆలపాటి కి పట్టం కట్టాలి అని అన్నారు. అలాగే ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం మరియు టీచర్లు మాట్లాడుతూ ఆలపాటి రాజేంద్రప్రసాద్ మీద తమకు నమ్మకం ఉంది అని, వారికి తప్పక తమ మద్దతు ఉంటుందని అని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు శ్రీహరి, వంగా శ్రీనివాసరావు, బత్తుల వెంకట్రావు, వి ఆర్ మాస్టర్, ఆదిత్య, శివ నాగేశ్వరావు, పలువురు విద్యావంతులు, టీచర్స్ మరియు జనసేన పార్టీ జిల్లా కమిటీ నాయకులు, కార్పొరేటర్లు, నగర కమిటీ నాయకులు, వార్డు అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా శివాలయ ప్రారంభోత్సవం

శతఘ్ని న్యూస్: అన్నమయ్య జిల్లా, మదనపల్లె నియోజకవర్గం, రామసముద్రం మండలం, మానేవారిపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు భువనేశ్వర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి గ్రామస్తుల ఆహ్వానం మేరకు గ్రామంలో నూతనంగా నిర్మించిన శివాలయం ప్రారంభోత్సవం నందు పాల్గొన్న జనసేన పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు, రాయలసీమ రీజనల్ కో-ఆర్డినేటర్ శ్రీమతి దారం అనిత, టిడిపి రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు శ్రీరాం చినబాబు, జనసేన సీనియర్ నాయకులు దారం హరి ప్రసాద్, కుప్పాల శంకర, కోటకొండ చంద్రశేఖర్, పతి, డాకరాజు, మహిళా నాయకురాలు ఉడత వాణి, బీసీ నాయకులు వెంకటేశ్వర్లు, టిడీపీ నాయకులు రాటకొండ మధుబాబు, ఆర్.జె వెంకటేష్, వట్టికొండ వెంకటేష్, తెలుగు యువత నాయకులు మహబూబ్ ఖాన్, బీజేపీ యువ నాయకులు శ్రీకాంత్ పాల్గొన్నారు.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 25 ఫిబ్రవరి 2025





## నరసాపురంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



శతఘ్ని న్యూస్: నరసాపురం, కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి, పేరాబత్తుల రాజశేఖరంను గెలిపించాలని కోరుతూ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ప్రభుత్వ విప్ మరియు నరసాపురం నియోజకవర్గ శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ ఆధ్వర్యంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికల ప్రచారంలో ఆంధ్రప్రదేశ్ మైనారిటీ సలహాదారులు, మాజీ శాసనమండలి ఛైర్మన్ ఎం.ఎ.షరీఫ్, మాజీ మంత్రివర్యులు కాపు కార్పొరేషన్ ఛైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, తెలుగుదేశం పార్టీ నరసాపురం నియోజకవర్గం ఇంచార్జ్ పొత్తూరి రామరాజు ఈ ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సోమవారం నరసాపురం నియోజకవర్గంలోని మొగల్తూరు మండలంలోని సెరేపాలెం, కొత్తపాలెంలో పలుచోట్ల ఉన్న గ్రాడ్యుయేట్ ఓటర్స్ ని కలిసి, కరపత్రాలను పంపిణీ చేసి, మీ 1.వ ప్రాధాన్యత ఓటు పేరాబత్తుల రాజశేఖరంకు వేసి గెలిపించవలసిందిగా ఓటర్లను కోరి అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ అబ్జర్వర్ సూర్యనారాయణ రాజు, జనసేన టిడిపి మండల అధ్యక్షులు కొల్లాటి గోపికృష్ణ, గుబ్బల నాగరాజు, నిప్పులేటి తారక రామారావు దూసనపూడి సత్యనారాయణ, తణుకుల మునీశ్వరరావు, లాక్కు బాబి, కొండేటి తాతాజీ కత్తుల వాసు కొప్పాడ నాగరాజు, బొల్ల చంటి, పాల రాంబాబు జనసేన–టిడిపి–బిజెపి నాయకులు, జనసైనికులు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## టీచర్ ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మకి మద్ధతుగా పడాల అరుణ

శతఘ్ని న్యూస్: గజపతినగరం, టీచర్ ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పాకలపాటి రఘువర్మకి బ్యాలెట్ నంబర్ 7 పై తం అమూల్యమైన ఓటు వేసి గెలిపించవలసినదిగా మాజీ మంత్రి వర్యులు, జనసేన పార్టీ పిఎసి సభ్యురాలు శ్రీమతి పడాల అరుణ తెలియచేసారు. సోమవారం గజపతినగరం ప్రభుత్వం జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల, ప్రభుత్వ బాలుర, బాలికల పాఠశాల సిబ్బందిని కలవటం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మునకాల జగన్నాధరావు, సీనియర్ నాయకులు రాపాక సాయి, ఇట్ల తిరుపతి, జిల్లా కార్యనిర్వాహక సభ్యులు మామిడి దుర్గాప్రసాద్, సీనియర్ నాయకులు మండల లక్ష్మీనాయుడు, దాసరి యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.



## 1 2వ డివిజన్లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



శతఘ్ని న్యూస్: ఉమ్మడి గుంటూరు, కృష్ణాజిల్లాల పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా రెండవ విడత ప్రచారంలో భాగంగా సోమవారం గుంటూరు తూర్పు నియోజకవర్గం 12వ డివిజన్లో ఎమ్మెల్సీ ఓటర్లను కలిసి ఆలపాటి రాజాకి మద్దతు ఇవ్వాలని, మరియు వారికి మొదటి ప్రయారిటీతో వారికి 1 అంకె వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరటం జరిగింది. ఈ కార్యక్రమంలో 12 వ డివిజన్ జనసేన పార్టీ అధ్యక్షుడు కొణిదె దుర్గాప్రసాద్, టిడిపి 12 వ వార్డు అధ్యక్షుడు ఎస్.కె.అబ్దుల్ సలీం, బిజెపి 12వ వార్డు అధ్యక్షుడు రమణ, టిడిపి వార్డు క్లస్టర్ ఆసిఫ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ వీరంజనేయస్వామి నూతన విగ్రహ ప్రతిష్ఠ



శతఘ్ని న్యూస్: అన్నమయ్య జిల్లా, టి.సుండుపల్లి మండలంలోని రాయచోటి, రాయవరం, పింఛ, రాజంపేట రోడ్లకు కూడలిలో బైరావగుట్ట సర్కిల్ నందు శ్రీ ఆంజనేయస్వామి గుడి ఎదుట మాజీ సర్పంచ్ రుద్రరాజు రాజమనోహర్ రాజు (డీలర్ రాజు) ఆధ్వర్యంలో శ్రీ వీరంజనేయస్వామి నూతన విగ్రహ ప్రతిష్ఠ ప్రారంభోత్సవం సందర్భంగా వారి ఆహ్వానం మేరకు రాజంపేట అసెంబ్లీ పార్లమెంట్ నియోజకవర్గ జనసేనపార్టీ నాయకులు రామ శ్రీనివాస్ స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. తదనంతరం అన్నసంతర్పణలో భక్తాదులకు మరియు ప్రజలకు భోజనాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజమ్మ, డాక్టర్ బలరామరాజు, మాజీ సర్పంచ్ పింఛ ప్రాజెక్ట్ ఛైర్మన్ కె.సుబ్బరామరాజు, మాజీ సర్పంచ్ టి.రాజగోపాల్, తెలుగుదేశం నాయకులు వెంకటేష్ నాయుడు, దామోదర్ నాయుడు, కాంచన రెడ్డయ్య, జనసేన నాయకులు జి.శ్రీనివాసరాజు, నంద్యాల సిద్దయ్య, ప్రతాప్ రెడ్డి, మాధురి విద్యాసంస్థలు అధినేత రెపన సుధాకర్, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ రాము నాయక్, జేసీబీ వెంకటేష్ పలువురు ప్రముఖులు, కూటమి శ్రేణులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, భక్తులు, చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

## కనపర్తి రోడ్డును పరిశీలించిన బొబ్బేపల్లి

శతఘ్ని న్యూస్: సర్వేపల్లి నియోజకవర్గం, జనసేన పార్టీ పిఓసి బొబ్బేపల్లి సురేష్ నాయుడు సర్వేపల్లి నియోజకవర్గంలోని పదులపురం మండలంలో కనపర్తికి వెళ్లే రోడ్డుని పరిశీలించడం జరిగింది. సర్వేపల్లి నియోజకవర్గం ప్రజలు రెండుసార్లు ఓట్లేసి గెలిపించిన మాజీ శాసనసభ్యులు మాజీమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి సొంత మండలం అని చెప్పుకునే పొదలకూరు మండలం. ఈ మండలంలో ప్రజలు రెండు సార్లు మెజార్టీ ఓట్లేసి గెలిపిస్తే ఇదే మండలంలో కనీసం రోడ్లు అస్తవ్యస్తంగా ఉంటే పట్టించుకున్న పాపాన పోలేదు, ఇదే పొదలకూరు మండలంలో కోట్ల రూపాయలు విలువ చేసే తిప్పలను మింగేశాడు, మైనింగ్ ని మింగేసాడు కోట్ల రూపాయలు దోచుకున్నాడు. నేడు కూటమిలో భాగంగా సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి 5 కిలోమీటర్లు రోడ్డుని నిర్మాణం చేసేలా మా వంతు కృషి చేస్తాం అని చెప్పి గ్రామస్తులకి మాట ఇవ్వడం జరిగింది. కుటమి ప్రభుత్వం ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ప్రజలకు ఎప్పుడూ అండగా ఉంటుంది, ఇది మంచి ప్రభుత్వం ఇది ప్రజా ప్రభుత్వం ప్రజలు మాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్వేపల్లి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు గుమ్మినేని వాణి భవాని నాయుడు సందూరి శ్రీహరి, నారదాసు రవి, మనోజ్, ప్రసాద్, తెలుగుదేశం పార్టీ నాయకులు జమీర్, పులపుతూరు రామ్ గోపాల్, మహేంద్ర, శివకృష్ణ, మురళి, మనోజ్, మదన్, వాసు, చైతన్య, గోపాల్, మధు, మహేష్, మాల్యాద్రి, శ్రీధర్, అశోక్, రవయ్య తదితరులు పాల్గొన్నారు.



## జింకా విజయకు అండగా నిలిచిన మలిశెట్టి

శతఘ్ని న్యూస్:ఆర్ధిక సాయం అందించిన జనసేన రాష్ట్ర చేనేత వికాస కార్యదర్శి రాటాల రామయ్య



రాజంపేట, సిద్దవటం మండలంలోని ఉప్పరపల్లె గ్రామానికి చెందిన జింకా సాంబయ్య సతీమణి జింకా విజయ గత పదేళ్ల నుండి కాలేయ వ్యాధితో బాధపడుతుంది. చికిత్సకు సరిపడా డబ్బులు లేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటుంది. ఈ విషయాన్ని తెలుసుకున్న రాజంపేట జనసేన పార్టీ ఇన్చార్జి మలిశెట్టి వెంకటరమణ రెండు నెలల సరిపడా మందుల కొరకు రూ.5000/– సోమవారం జనసేన రాష్ట్ర చేనేత వికాస కార్యదర్శి రాటాల రామయ్య చేతుల మీదుగా బాధితురాలికి అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్దకోట్ల శివాజీ, వినయ్, ప్రసాద్ పాల్గొన్నారు.

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

మంగళవారం, 25 ఫిబ్రవరి 2025



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 25 ఫిబ్రవరి 2025







## జనసేన పార్టీ ఆధ్వర్యంలో మందులు పంపిణీ

శతఘ్ని న్యూస్: నంద్యాల, మహా శివరాత్రి మహోత్సవాలను పురస్కరించుకుని జనసేన పార్టీ తరపున సెవెన్ హిల్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ నిర్వహిస్తున్న వైద్య శిబిరానికి ఔషధాలను విరాళంగా అందజేసినట్లు నంద్యాల జనసేన సమన్వయకర్త పిడతల సుధాకర్, సెవెన్ హిల్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ భాగస్వామీ జనసేన నాయకులు సుధా మోహన్ రెడ్డి పేర్కొన్నారు. జనసేన పార్టీ సమాజసేవ, ప్రజా సంక్షేమం లక్ష్యంగా ముందుకు సాగుతున్న సందర్భంలో, ఈ వైద్య సేవా కార్యక్రమం ప్రజల ఆరోగ్య సంరక్షణకు ఎంతో తోడ్పడుతుందని జనసేన నంద్యాల సమన్వయకర్త పిడతల సుధాకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి, కమిటీ సభ్యులు ఉస్మాన్ బాషా, జనసేన కార్యకర్తలు వెంకటేష్, సందీప్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

శతఘ్ని న్యూస్: శ్రీకాకుళం, సాహుకారి అన్నపూర్ణమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె కుమారుడు సాహుకారి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో రెడ్‌క్రాస్ భవనంలో రక్తదాన శిబిరాన్ని సోమవారం నిర్వహించారు. ముందుగా అన్నపూర్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రముఖ వైద్యులు, జనసేన నాయకులు డాక్టర్ దానేటి శ్రీధర్ మాట్లాడుతూ సాహుకారి నాగేశ్వరరావు స్నేహశీలి అని, తన తల్లి జయంతి రోజున ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రతీ ఒక్కరూ తల్లిదండ్రుల పట్ల గౌరవభావంతో మెలగాలని సూచించారు. ఈరోజు అన్నదానం, పండ్లు పంపిణీ, ట్రాఫిక్ కానిస్టేబుళ్లకు కళ్లద్దాలు పంపిణీ తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, భవిష్యత్‌లో అన్నపూర్ణమ్మ చారిటబుల్ ట్రస్టు ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ అన్వేష్, స్వాతి, పోలుమహంతి ఉమామహేశ్వరరావు, రాయితీ చంద్రశేఖర్, శాంతారావు, శ్రీనివాస్ పట్నాయిక్, నిక్కు అప్పన్న, బలివాడ మల్లేశ్వరరావు, పి.శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు యువత రక్తదానం చేశారు. వారికి మెమెంటోలను, రెడ్‌క్రాస్ తరపున మెడల్స్‌ను బహుకరించారు. డాక్టర్ దానేటి శ్రీధర్ ను మొమెంటోతో పాటు దుశ్శాలువతో నాగేశ్వరరావు సన్మానించారు.



## టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి పాకలపాటి రఘువర్మని గెలిపించండి: బాబు పాలూరు

శతఘ్ని న్యూస్: పార్వతీపురం మన్యం జిల్లా జనసేన పార్టీ ఆధ్వర్యంలో కూటమి ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి అయినటువంటి పాకలపాటి రఘువర్మకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ పార్వతీపురం నియోజకవర్గ కేంద్రంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించారు అనంతరం జనసేన పార్టీ నాయకులు బాబు పాలూరు మరియు మండల అధ్యక్షురాలు శ్రీమతి ఆగూరు మణి జనసైనికులు మాట్లాడుతూ ఉపాధ్యాయులందరూ తమ మొదటి ప్రాధాన్యత ఓటు పాకలపాటి రఘువర్మ ఓటు వేసి శాసనమండలికి ఎన్నుకోవాలని ఉపాధ్యాయులను కలుసుకొని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి బాబు పాలూరు, మండల అధ్యక్షురాలు శ్రీమతి ఆగూరు మణి, మన్యం జిల్లా డి.ఆర్.సి మెంబర్ శ్రీమతి బోనెల గోవిందమ్మ, కార్యనిర్వహణ కార్యదర్శి గొర్లె చంటి, సీనియర్ నాయకులు రాజాన రాంబాబు, బంటు శిరీష్, అల్లు సాయి, పవన్ శర్మ, ఆగూరు శ్రీను, రౌతు బాలు, కనకరాజు తదితర నాయకులు పాల్గొన్నారు.



## పాలకొండలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

శతఘ్ని న్యూస్: పాలకొండ, వీరఘట్టం మండల కేంద్రంలో సోమవారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, నియోజకవర్గం జనసేన ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ ఆదేశాలు మేరకు అధ్యక్షులు ఉదయాన ఉదయ్ భాస్కర్ ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎన్నిక సందర్భంగా కూటమి బలపరిచిన అభ్యర్థి పాకాలపాటి రఘు వర్మకి మద్దతుగా ప్రతి స్కూల్ కి, కాలేజీకీ వెళ్లి ప్రచారం చెయ్యడం జరిగింది. గతంలో గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో ఏవిదంగా ప్రతి ఓటర్ దగ్గరకు వెళ్లి పరిస్థితులు చెప్పి కష్టపడి గెలిపించామో, ఇప్పుడు కూడా కూటమి అభ్యర్థి గెలిపించే బాధ్యత మనకుందని మీటింగ్ లో నాయకులు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మాజీ తోటపల్లి ప్రాజెక్ట్ చైర్మన్ నిమ్మక పాండురంగ రావు, మాజీ ఏ.ఎం.సి చైర్మన్ పొదిలపు కృష్ణ మూర్తి నాయుడు, టీడీపీ అరకు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పొన్నాడ నాగేశ్వర రావు, పట్టణ అధ్యక్షులు జామి లక్ష్మీనారాయణ, నీటి సంఘం అధ్యక్షులు చింత ఉమా మహేశ్వర రావు, మాజీ నీటి సంఘం అధ్యక్షులు బల్ల హరి, గొర్లె గౌరీ నాయుడు, మండల ఎస్సీ సెల్ లింగాల చంటి, నాయిని బ్రాహ్మణ అధ్యక్షులు దళ్ళవలస శ్రీనివాస, కర్రీ జగదీశ్, సత్యం నాయుడు, కుమార స్వామి, రామకృష్ణ (కెళ్ల) కొంచాడ రామకృష్ణ, శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి జనసేన జానీ, జనసేన క్రీయశీలక వాలంటీర్ మత్స పుండరికం, సరిపల్లి అచ్యుత రావు, ఉదయాన చరణ్, కర్నెన సాయి పవన్ మరియు వివిధ గ్రామాల కూటమి నాయకులు పాల్గొన్నారు.



## ఆలపాటి గెలుపు జనసైనికుల బాధ్యత

★తిరువూరు నియోజకవర్గ జనసేన సమన్వయకర్త మనుబోలు శ్రీనివాసరావు పిలుపు




శతఘ్ని న్యూస్: తిరువూరు, ఏ.కొండూరు, ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క జనసేన నాయకుడు, జనసైనికులు, వీరమహిళలు పనిచేయాలని తిరువూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త మనుబోలు శ్రీనివాసరావు, గంపలగూడెం జనసేన మండల పార్టీ అధ్యక్షులు చింతలపాటి వెంకటకృష్ణ పిలుపునిచ్చారు. మండలంలో చీమలపాడు గ్రామంలో సోమవారం వారు స్థానిక పత్రిక విలేకరులతో మాట్లాడుతు ఉమ్మడి కృష్ణా గుంటూరు జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను కూటమి నాయకత్వం ఎన్నికల బరిలో దింపిందని జనసేన నాయకులు, జనసైనికులు ఆలపాటికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసే విధంగా ముమ్మర ప్రచారం జరపాలని ఆయన కోరారు. అదే విధంగా విద్య, ఉపాధి అవకాశాలు పెంపొందించుకోవాలంటే ఆలపాటిని గెలిపించుకోవాలని వారు అన్నారు. భవిష్యత్తు రోజుల్లో విద్యా, ఉద్యోగ, ఉపాధి కొరకు తన గళాన్ని శాసన మండలిలో వినిపించాలంటే ఆలపాటి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని వారు సూచించారు. అలానే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి అందిస్తున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్ర ప్రగతిని ముందుకు తీసుకెళ్లే విధంగా ఉన్నాయని ఉమ్మడి కృష్ణా గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్స్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను గెలిపించడమే లక్ష్యంగా జనసైనికులు పనిచేయాలని వారు పిలుపునిచ్చారు. గ్రాడ్యుయేట్ ఓటర్లు విద్యా ఉద్యోగాల నిమిత్తం వేరే ప్రాంతాల్లో పనిచేస్తున్న జనసైనికులు, వీర మహిళలు బాధ్యతగా ఈనెల 27వ తేదీన తమ పోలింగ్ కేంద్రాల వద్దకు వచ్చి కూటమి అభ్యర్థి ఆలపాటికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాల్సిన బాధ్యత జనసైనికులపై ఉందని ప్రతి ఒక్క జనసైనికుడు కూటమి అభ్యర్థి ఆలపాటి విజయానికి కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
మంగళవారం, 25 ఫిబ్రవరి 2025



## ఈర్ల చెరువు పార్క్ – బీర్‌ల చెరువా ?

శతఘ్ని న్యూస్: శేరిలింగంపల్లి మంజీర పైపులైన్ రూట్ లోని ఈర్ల చెరువు పార్కును సోమవారం శేరిలింగంపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ డా.మాధవరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనారోగ్యకరమైన పరిస్థితుల వల్ల ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారింది. చెరువు అభివృద్ధి కోసం మేయర్ విజయలక్ష్మి దత్తత తీసుకున్నప్పటికీ, పనులు కేవలం శిలాఫలకాలకే పరిమితమయ్యాయి. చెరువును సంరక్షించాల్సిన బాధ్యత ఉన్న అధికారులే డ్రైనేజీ నీటిని నేరుగా చెరువులో కలిపేస్తున్నారు. దీంతో భూగర్భజలాలు కలుషితం అవుతున్నాయి. ప్రజలు తాగునీటికి కూడా భయపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. వాకింగ్ ట్రాక్ పూర్తిగా ధ్వంసమై, ప్రజలకు వాడే పరిస్థితి లేదు. మంజూరైన నిధులు ఎక్కడా కనిపించకుండా, కేవలం శిలాఫలకాలకే పరిమితమయ్యాయి. అధికారుల నిర్లక్ష్యం, నిధుల దుర్వినియోగంపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. పర్యావరణ పరిరక్షణ అనే మాటలు మాటలుగానే మిగిలిపోయాయి. అభివృద్ధి లేకపోవడం ఒక్కటే కాదు, పార్క్ పరిసరాలు అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రంగా మారాయి. ఎటు చూసినా బీర్ బాటిళ్లు, చెత్త కుప్పలు కనిపిస్తున్నాయి. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు, చెరువు పునరుద్ధరణకు తక్షణమే చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ డిమాండ్ చేస్తోందని అన్నారు. ప్రభుత్వం, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని హెచ్చరిస్తోంది. ఈ కార్యక్రమంలో హాఫీజ్ పేట్ డివిజన్ జనరల్ సెక్రటరీ నిరంజన్, చందానగర్ డివిజన్ అధ్యక్షులు బి అరుణ్ కుమార్, చందానగర్ డివిజన్ జనరల్ సెక్రటరీ ఉలిసి శ్రీనివాసరావు, మియాపూర్ డివిజన్ అధ్యక్షులు హరి నాయక్, రమా రాహుల్ వివిధ కో–ఆర్డినేటర్ లు, నాయకులు, జనసైనికులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.




## కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి గెలిపించాలి: పిసిని చంద్రమోహన్

శతఘ్ని న్యూస్: ఉత్తరాంధ్ర టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత ఓటు కూటమి బలపరిచిన అభ్యర్థి పాకలపాటి రఘువర్మకు వేసి ఉపాధ్యాయ నాయకుడిని శాసన మండలికి పంపాలని ఉపాధ్యాయులు, ఉద్యోగులను కోరిన జనసేన జిల్లా అధ్యక్షులు పిసిని చంద్రమోహన్. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలలో కూటమి బలపరిచిన అభ్యర్థిని గెలిపించాలని కోరారు జనసేన జిల్లా అధ్యక్షులు పిసిని చంద్రమోహన్. పాలకొండ నియోజకవర్గ జనసేన శాసనసభ్యులు వారి కార్యాలయంలో పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్ల పాలనలో శాసన సభ్యులకు కూడా చట్టసభలలో మాట్లాడే అవకాశం ఇవ్వలేదని ఆయన అన్నారు. టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలలో శాసన మండలిలో అనుభవజ్ఞులైన పాకాలపాటి రఘువర్మకి మరొక్కసారి అవకాశం కల్పిస్తే ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ప్రశ్నించే గొంతుక అవుతారని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చేసిన అభివృద్ధిని చూసి రఘువర్మ గారికి తమ మొదటి ప్రాధాన్యత ఓటు వెయ్యాలని పేరు పేరునా ఉపాధ్యాయులను కోరిన జనసేన జిల్లా అధ్యక్షులు పిసిని చంద్రమోహన్. ఈ కార్యక్రమంలో గిరిజన సహకార సంఘ స్టేట్ డైరెక్టర్ నిమ్మల నిబ్రం, తూర్పు కాపు స్టేట్ డైరెక్టర్ టంకాల దుర్గారావు, తోటపల్లి ప్రాజెక్ట్ చైర్మన్ ప్రతినిధి పొదిలాపు కృష్ణమూర్తి నాయుడు, పాలకొండ టౌన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గంట సంతోష్, మాజీ హాస్పిటల్ కమిటీ చైర్మన్ వెన్నపు శ్రీను, జనసేన భామిని మండల పార్టీ అధ్యక్షులు రుంకు కిరణ్ మరియు వివిధ హోదాలో ఉన్న కూటమి నాయకులు పాల్గొన్నారు.







